సమాజంలో పోలీసుల పాత్ర కీలకం



హుస్నాబాద్: బహుమతులు అందజేస్తున్న సీఐ కిరణ్



కొండపాక(గజ్వేల్): మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి

కొండపాక(గజ్వేల్): రాష్ట్ర సాధనలో పోలీసుల పాత్ర కీలకమని డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కుకునూరుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై పుష్పరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం మండల బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి సురక్షా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టి దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను అమలులోకి తెచ్చి ప్రజలు, పోలీసుల మధ్య స్నేహపూరితమైన బంధాలు ఏర్పడేలా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో అందరినీ భాగస్వామ్యం చేస్తూ 20 రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎన్‌ఆర్‌ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు మాధురీరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు చింతల సాయిబాబ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్‌లు మిట్టపల్లి వసంత, పుల్లోజు కిరణ్‌కుమార్‌చారి, సంజీవరెడ్డి, నీల మల్లేశం, అమ్ముల రమేశ్, కందూరి కనకవ్వ, రవీందర్, కోల శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ సురేందర్‌రావు, నాయకులు సుదర్శన్ చారి, కనకరాంలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

హుస్నాబాద్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సురక్షా దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం 5కే రన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కిరణ్ మాట్లాడుతూ.. ఆరోగ్య సిద్దిపేటలో భాగంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ యోగా, రన్నింగ్, వాకింగ్, ధ్యానం చేయాలని ఆయన సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్ పాల్గొన్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకిలో ఎస్‌ఐ ప్రవీణ్‌రాజ్ ఆధ్వర్యంలో ఆదివారం 5కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. సీపీ శ్వేత ఆదేశాల మేరకు 5కేరన్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైన వెంటనే 100కు డయల్ చేయొచ్చన్నారు. మహిళల రక్షణ కోసం షీటీంలు ఏర్పాటు చేసిందని తెలిపారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మన్, తిరుపతి, రాజయ్య పాల్గొన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామ సమీపంలోని మర్రికుంట నుంచి అక్కన్నపేట పోలీస్‌స్టేషన్ వరకు ఆదివారం 5కే రన్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీలను ఎస్‌ఐ వివేక్ ప్రారంభించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. అంతకుముందు ఇటీవల రైలు ప్రమాదాల్లో మృతి చెందిన వారికి కొన్ని నిమిషాల పాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో చౌటపల్లి సర్పంచ్ గద్దల రమేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు జంగపల్లి వెంకటనర్సయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వర్గల్(గజ్వేల్): మండలంలోని గౌరారం పోలీస్ స్టేషన్‌లో సురక్షా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా గడచిన పదేళ్లలో పోలీసుశాఖ సాధించిన పురోగతిని ఎస్‌ఐ సంపత్‌కుమార్ వివరించారు.అందుకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు.

జగదేవ్‌పూర్(గజ్వేల్): జగదేవ్‌పూర్‌లోని ఎస్‌ఐ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా సురక్షా దినోత్సవం నిర్వహించారు. ఉదయం మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లో 3కే రన్ నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ వ్యవస్థ, చట్టాలపై ప్రజాప్రతినిధులు, యువకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేషంగౌడ్, రైతుబంధు మండల కో–ఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హుస్నాబాద్: సురక్షా దినోత్సవం సందర్భంగా పోలీస్‌లు విధుల నిర్వహణలో ప్రజలకు రక్షణ, పోలీస్ సేవలపై ఆదివారం పట్టణంలోని రాజరాజేశ్వర ఫంక్షన్‌హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కిరణ్ మాట్లాడుతూ.. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా నేను సైతం ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో సిద్దిపేట జిల్లాలో పట్టణాలు, గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాలు నిరోధిస్తున్నారన్నారు.

వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

చిన్నకోడూర్(సిద్దిపేట): క్రమం తప్పకుండా వ్యాయామం, వాకింగ్ చేస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ అన్నారు. ఆదివారం చిన్నకోడూర్ పోలీసుల ఆధ్వర్యంలో 5కే రన్ నిర్వహించగా ఎంపీపీ మాణిక్యరెడ్డి, రూరల్ సీఐ జానకీరామ్‌రెడ్డి జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. అనంతరం పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ శివానందం, సర్పంచ్ శ్రీనివాస్, పాపయ్య, ఉమేశ్‌చంద్ర, ఆంజనేయులు, జయవర్ధన్‌రెడ్డి,ఎల్లయ్య, చంద్రం, మల్లేశం, రాజలింగం పాల్గొన్నారు.

బాధ్యత కలిగిన ప్రతి పౌరుడూ పోలీసే

మిరుదొడ్డి(దుబ్బాక): బాధ్యత కలిగిన ప్రతి పౌరుడూ ఒక పోలీసేనని ఎంపీపీ గజ్జెల సాయిలు, ఎస్‌ఐ శ్రీధర్‌గౌడ్ అన్నారు. మిరుదొడ్డి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం సురక్షా దినోత్సవం నిర్వహించారు. నేరాల నియంత్రణ కోసం పోలీసులు వాడుతున్న అధునాతన సాంకేతిక అంశాలు, సీసీ కెమెరాల పనితీరు, సైబర్ క్రైం, చట్టాలపై యువకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బాల్‌రాజు, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, సర్పంచ్ రాములు, బీఆర్‌ఎస్ నాయకుడు లింగం పాల్గొన్నారు.



అక్కన్నపేట(హుస్నాబాద్): 5కే రన్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ వివేక్



బెజ్జంకి(సిద్దిపేట): 5కే రన్‌లో ఎస్‌ఐ ప్రవీణ్‌రాజ్ తదితరులు



వర్గల్(గజ్వేల్): కరపత్రాలు విడుదల చేస్తున్న ఎస్‌ఐ సంపత్‌కుమార్ తదితరులు



చిన్నకోడూర్(సిద్దిపేట): పోటీలను ప్రారంభిస్తున్న రాధాకృష్ణశర్మ, తదితరులు

క్లుప్తంగా

దుర్గామాతకు ప్రత్యేక పూజలు



ఎమ్మెల్యే ముత్తిరెడ్డితో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని వీరన్నపేటలో వారం రోజులుగా జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠోత్సవాలు, గ్రామ దేవతల బోనాల ఉత్సవాలకు ఆదివారం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి దుర్గామాత ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఆయన వెంట ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, సర్పంచ్ భిక్షపతి, ఎంపీటీసీ శివశంకర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎల్లారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మల్లేశం, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు అంజయ్య, బుచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

పాఠశాల అభివృద్ధికి చేయూతనివ్వాలి



మాట్లాడుతున్న వెంకట్రామిరెడ్డి

హుస్నాబాద్‌రూరల్: పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి చేయూతనిచ్చి స్ఫూర్తిగా నిలవాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి అన్నారు. ఆదివారం మీర్జాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ప్రాథమిక విద్యను అభ్యసించిన విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉండటం అభినందనీయమన్నారు. విద్యార్థుల భవిష్యత్, భద్రత కోసం పాఠశాలకు సీసీ కెమెరాలను అందించనున్నట్లు పూర్వ విద్యార్థులు ప్రకటించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపత్‌రెడ్డి, డాక్టర్ ఎల్.ధర్మా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నవగ్రహ రుద్ర చండీయాగం



యాగం నిర్వహిస్తున్న అర్చకులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జేష్ఠ్య మాస పౌర్ణమి సందర్భంగా ఆదివారం పట్టణంలోని శ్రీ ఉమా పార్థీశ్వర కోటిలింగేశ్వర ఆలయంలో నవగ్రహ రుద్ర చండీయాగం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న సీఐ కృష్ణ

మిరుదొడ్డి(దుబ్బాక): ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ కోరారు. అక్బర్‌పేట–భూంపల్లి మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రన్ ఫర్ హెల్త్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల 5న నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే 5కే రన్ కార్యక్రమంలో యువత పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో దుబ్బాక ఎస్‌ఐ మహేందర్, భూంపల్లి పోలీస్ సిబ్బంది బిక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మండల కమిటీలతో బీఎస్పీ బలోపేతం

వర్గల్(గజ్వేల్): మండల కమిటీలను బలోపేతం చేస్తూ బీఎస్పీ పురోగతికి బాటలు వేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మోహన్ అన్నారు. ఆదివారం వర్గల్ మండలం తునికిఖాల్సాలో మండల అధ్యక్షుడు ప్రవీణ్ అధ్యక్షతన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మండల కమిటీని పూర్తిస్థాయిలో పటిష్టం చేయాలని సూచించారు. తెలంగాణ సాధించుకొని పది సంవత్సరాలు గడచినా అమరుల కలలు ఇంకా నెరవేరలేదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో లేవని, రాజకీయ ఒత్తిళ్లు లేకుండా పోలీసులు పనిచేయడం లేదన్నారు. మన ఆకాంక్షలు నెరవేర్చుకునేందుకు బహుజన రాజ్యస్థాపనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఓంకార్, నాయకులు ఎల్లం, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్



బీమా చెక్కు అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

వర్గల్(గజ్వేల్): కార్యకర్తలకు బీఆర్‌ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఇటీవల వేర్వేరు ప్రమాద ఘటనల్లో అనంతగిరిపల్లికి చెందిన ఎల్లంకుల స్వామి, చాప శ్రవణ్, అంబర్‌పేటకు చెందిన అల్లపురం సాయిలు, శేరిపల్లికి చెందిన మోతెకాని నాగులు మృతి చెందారు. పార్టీ సభ్యత్వం ఉన్నందున వీరికి ఒక్కొక్కరికి రూ. 2లక్షల చొప్పున పరిహారం మంజూరుకాగా, ఆదివారం చెక్కులను ఆయా కుటుంబాలకు అందజేశారు. మృతుల కుటుంబీకులకు పార్టీ పరంగా సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బాలూ యాదవ్, ఎంపీపీ లతారమేశ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నాగరాజు, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు యాదగిరిగౌడ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రన్ ఫర్ హెల్త్ విజయవంతం



జెండా ఊపి పోటీలను ప్రారంభిస్తున్న పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు

మద్దూరు(హుస్నాబాద్): దూళ్మిట్ట మండల కేంద్రంలో మద్దూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ హెల్త్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఆదివారం ఉదయం రన్ ఫర్ హెల్త్ కార్యక్రమాన్ని చేర్యాల సీఐ సత్యనారాయణ, మద్దూరు ఎస్‌ఐ నారాయణలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దుప్పుడు దీపికవేణుగోపాల్‌రెడ్డి, జాలపల్లి ఎంపీటీసీ చేట్కూరి కల్యాణిక మలాకర్, మాజీ జెడ్పీటీసీ నాయగోని పద్మవెంకట్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి చేయాలి



రాజేందర్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ సాయిలు తదితరులు

మిరుదొడ్డి(దుబ్బాక): బీఆర్‌ఎస్ బలోపేతానికి కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఎంపీపీ గజ్జెల సాయిలు అన్నారు. మిరుదొడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన పత్తి రాజేందర్‌ను ఆదివారం మిరుదొడ్డిలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేయడానికి ఇప్పటి నుంచే పార్టీ నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి, సర్పంచ్‌లు రాములు, శంకర్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు సూకూరి లింగం, మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ధర్మారం కుమార్, నాయకులు దుర్గారెడ్డి, గొట్టం రాధాకృష్ణ, నరేశ్‌గౌడ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బక్కి వెంకటయ్యపై చర్యలు తీసుకోవాలి

మిరుదొడ్డి(దుబ్బాక): ఉన్నతమైన పదవుల్లో ఉన్న డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య కాసుల కోసం ఆశ పడడం సరికాదని, ఆయనపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఎల్ముల దేవరాజు డిమాండ్ చేశారు. ఆదివారం మిరుదొడ్డిలో ఆయన మాట్లాడుతూ.. అధికార పార్టీలో ఉన్నతమైన పదవుల్లో ఉన్న బక్కి వెంకటయ్య సతీమణి భూంపల్లి సర్పంచ్ బక్కి భాగ్యలక్ష్మి పేరుతో ఎస్సీ కార్పొరేషన్ నుంచి రూ.6లక్షల యూనిట్‌ను తన పలుకుబడితో మంజూరు చేయించాడని ఆరోపించారు. దీంతో అర్హులైన ఎస్సీ నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం జరిగిందని మండిపడ్డారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడాల్సిన అధికార పార్టీ నాయకులు ప్రజాధనానికి తూట్లు పొడవడం సరికాదన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాల్సిన ఎస్సీ కార్పొరేషన్ అధికారులు అర్హులను విస్మరించి ఉన్నత పదవుల్లో ఉన్నవారిని అర్హులుగా గుర్తించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా భూంపల్లి సర్పంచ్ పేరుతో మంజూరైన యూనిట్‌ను రద్దు చేసి అర్హులైన నిరుద్యోగులకు ఉపాధి చూపాలన్నారు. లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ జిల్లా కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మొగుళ్ల మల్లేశం, మండల నాయకులు సదానందరెడ్డి, ఎల్లం, రాములు, శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, భూపాల్‌రెడ్డి, కుమార్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంగారులొద్దితండాను జీపీగా ప్రకటించాలి



ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న తండావాసులు

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని రామవరం గ్రామ పంచాయతీ పరిధిలో గల బంగారులొద్ది తండాను నూతన గ్రామపంచాయతీగా ప్రకటించాలని కోరుతూ ఆదివారం పలువురు తండావాసులు ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌కు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తండాకు చెందిన భానోతు భాస్కర్‌నాయక్ మాట్లాడుతూ.. బంగారులొద్దితండా, సోమాజీతండాలతో పాటుగా నూతనంగా నిర్మిస్తున్న పునరావాస కాలనీలోని జాలుబాయితండా, తిరుమల్‌తండా, చింతల్‌తండా, సేవ్యనాయక్‌తండా, బొంద్యనాయక్‌తండా కలపాలన్నారు. పునరావాస కాలనీలో మొత్తం 185 కుటుంబాలు ఉంటాయన్నారు.దాదాపు 800మంది జనాభా ఉంటుందన్నారు. దీనికి ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సానుకూలంగా స్పందించారని, జీపీ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని చెప్పినట్లు భాస్కర్ పేర్కొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి



ఆకునూరులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ బృందం

చేర్యాల(సిద్దిపేట): బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని ఉపాధ్యాయులు అన్నారు. మండల పరిధిలోని ఆకునూరులో బడి బాట కార్యక్రమం చేపట్టిన వారు ప్రతి ఇంటికి వెళ్లి బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, పాఠశాల మన ఊరు మన బడి కార్యక్రమంలో ఎంపికై ందని, పాఠశాలలో అన్ని వసతులతో పాటు ఈ ఏడాది నుంచి డిజిటల్ తరగతులు ప్రారంభం కానున్నాయన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఐలయ్య, ఉపాధ్యాయులు ప్రభాకర్, అశోక్, వెంకటేశ్వర్లు, షకీల్‌పాషా, రజియోద్దీన్, సీఆర్పీ కనకరాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

మర్కూక్(గజ్వేల్): మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన శంకర్‌సింగ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపీపీ పాండు, జెడ్పీటీసీ మంగమ్మరాంచంద్రం, ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కనకయ్యలు ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, రూ.25వేల ఆర్థికసాయం అందించారు.

ఈదురుగాలుల బీభత్సం



మిరుదొడ్డి(దుబ్బాక): రోడ్డుపై పడ్డ చెట్లను ట్రాక్టర్‌తో తొలగిస్తున్న సిబ్బంది



లక్కపల్లిలో ఇంటిపై కూలిన చెట్టు



శాకారంలో నేలకూలిన ఇంటి పైకప్పరేకులు

మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రమైన మిరుదొడ్డిలో ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి తోడు బలమైన ఈదురు గాలులు వీచాయి. ఈదురుగాలుల ధాటికి రోడ్లపై చెట్లు అడ్డంగా విరిగి పడటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. గ్రామ పంచాయతీ సిబ్బంది ట్రాక్టర్ సహాయంతో చెట్లను తొలగించారు. కాగా మిరుదొడ్డి అందె రోడ్డులో సింటెక్స్ వాటర్ ట్యాంక్ గాలికి ఎగిరి కరెంట్ తీగలపై పడి వేలాడడంతో కరెంట్ తీగలు ఎక్కడ తెగి పడతాయోనని ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గ్రామస్తులు విద్యుత్ అధికారులకు సమాచారం చేరవేయడంతో విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేశారు. కరెంటు తీగలపై వేలాడుతున్న వాటర్ ట్యాంకును తొలగించారు. దీంతో పెను ప్రమాదం తప్పిందని కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు.

వర్గల్(గజ్వేల్): మండలంలోని శాకారంలో రెండు రేకుల ఇళ్ల పైకప్పులు లేచిపోయాయి. శాగంటి యాదమ్మ, నర్సింలులకు చెందిన రేకుల ఇళ్ల పైకప్పులు పూర్తిగా లేచిపోయి దూరంగా పడిపోయాయి. దీంతో ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.

మద్దూరు(హుస్నాబాద్): మండల పరిధిలోని లక్కపల్లిలో గంధమల్ల ప్రభాకర్ ఇంటిపై చెట్టు కూలడంతో ప్రభాకర్ కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలయ్యాయి. పలు గ్రామాల్లో ఈదురుగాలులతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

ఐటీఐ కళాశాల భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి

ఎంపీ ప్రభాకర్‌రెడ్డి



భూమిపూజ చేస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాకటౌన్: ఐటీఐ కళాశాల భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి ఈ అకాడమిక్ సంవత్సరంలో అందించాలని ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం దుబ్బాక పట్టణంలో రూ.4కోట్ల నిధులతో నిర్మిస్తున్న ఐటీఐ కళాశాల భవన నిర్మాణ పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కళాశాల భవన పనులు నత్తనడకన సాగడంపై సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ అసోసియేషన్ భవన నిర్మాణానికి ఎంపీ భూమిపూజ చేశారు. అనంతరం పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రాజమౌళి, బక్కి వెంకటయ్య, గన్నె భూంరెడ్డి, కొత్త కిషన్‌రెడ్డి, గుండెల్లి ఎల్లారెడ్డి, కౌన్సిలర్లు మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు వడ్లకొండ శ్రీధర్, చింత రాజ్‌కుమార్, జిందం శ్రీనివాస్, బింగి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

వైభవంగా ముగిసిన ఎల్లమ్మ జాతర



బాసింగాలు విప్పుతున్న గౌడ కులస్తులు



ఆలయం ఆవరణలో కిక్కిరిసిన భక్తులు

హుస్నాబాద్: పట్టణంలో గల రేణుకా ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు ఆదివారంతో వైభవంగా ముగిశాయి. ఈ జాతర వైశాఖ పౌర్ణమి మే 5న ప్రారంభమై జూన్ 4 ఆదివారం జేష్ఠ పౌర్ణమి రోజు ముగిసింది. అమ్మవారికి కల్యాణం రోజు కట్టిన బాసికాలు నెలరోజులు పూర్తయిన సందర్భంగా గౌడ కులస్తులు విప్పారు. నెలరోజుల్లో దాదాపు 1లక్ష మంది భక్తులు అమ్మవారికి బోనాలు, ఒడి బియ్యం, పట్నాలు వేసి కానుకలు, మొక్కులు సమర్పించుకున్నారు. చివరిరోజు భక్తులు అమ్మవారిని క్యూలైనలో ఉండి దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు దాదాపు 5 గంటలు సమయం పట్టింది.

బాధిత కుటుంబానికి చేయూత



నగదు, సామగ్రి అందజేస్తున్న ఆపన్నహస్త మిత్రబృందం సభ్యులు

గజ్వేల్‌రూరల్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబానికి గజ్వేల్‌కు చెందిన ఆపన్నహస్త మిత్రబృందం సభ్యులు చేయూతనందించారు. దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్‌కు చెందిన దివ్యాంగుడు పోతురాజు వెంకటేశ్‌కు తల్లితో పాటు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ నిరుపేద కుటుంబం వెంకటేశ్‌కు వచ్చే పింఛన్‌పైనే ఆధారపడి జీవనం సాగిస్తుంది. ఇటీవల వెంకటేశ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అతని బంధువులు, గ్రామస్తులు చందాలు వేసుకొని అంత్యక్రియలు నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ పట్టణానికి చెందిన ఆపన్నహస్త మిత్రబృందం సభ్యులు ఆదివారం ఇందుప్రియాల్‌కు చేరుకొని బాధిత కుటుంబ సభ్యులకు రూ.15వేల నగదుతో పాటు రూ. 5వేల విలువ చేసే నిత్యావసర సామగ్రిని అందజేసి మనోధైర్యం కల్పించారు.

పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

చేర్యాల(సిద్దిపేట): ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణ కేంద్రంలో సంఘం మండల అధ్యక్షుడు మలిపెద్ది బాలభాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సురేశ్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి విద్యావ్యవస్థ బలోపేతం చేయాలన్నారు. పాఠశాలల ప్రారంభంలోపు విద్యావలంటీర్లను నియమించి, ప్రతి పాఠశాలకు స్కావెంజర్‌ను కేటాయించి మన ఊరు మన బడి పథకాన్ని అన్ని పాఠశాలల్లో అమలు చేయాలన్నారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న పదోన్నతులు, బదిలీలు పూర్తి చేసి, 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘ ప్రతినిధులు వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, బాలభాస్కర్, రామాంజనేయులు, కనకయ్య, మల్లేశం, శ్యామ్‌సుందర్‌రెడ్డి, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు